అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 206 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శుక్రవారం 23 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-



## అప్పుల విషయంలో

# మోడీ ఖ్యాతిని వివరిస్తున్న రేవంత్... కీలక వ్యాఖ్యలు!

**అక్షర విజేత, తెలంగాణ :** కేంద్రంలో బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కేంద్రప్రభుత్వ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధించడానికి వాడుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బీఆరెస్స్, గతంలో టీడీపీ కూడా మోడీ & కో పై ఈ తరహా ఆరోపణలు బలంగా చేశాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

అవును... కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకొని, కొందరికే లబ్ధి చేకూరేలా ప్రధాని మొడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాలు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఈ సందర్భంగా దేశంలోని అన్ని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు చేపట్టింది.

ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని అన్నారు. ఇదే క్రమంలో... 16 మంది ప్రధానులు చేసిన అప్పులకంటే.. నరేంద్ర మోడీ రెండింతలు ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు.

ఇదే క్రమంలో... దేశాన్ని మోడీ, అమిత్ షా, అదానీ, అంబానీ చెరబట్టారని.. సెబీ ఛైర్ పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలని.. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ అని.. భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచిన ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు.

ఇదే క్రమంలో... రాజీవ్ గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోపక్క... నరేంద్ర మోడీ మాత్రం వాట్సప్ యూనివర్సిటీ పెట్టి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల సమయంలో మోడీ వ్యాఖ్యలను గుర్తుచేశారు.

ఇందులో భాగంగా... బీజేపీకి 400 పార్లమెంట్ స్థానాలు వస్తాయని మోడీ అన్నారని చెప్పిన రేవంత్... కానీ 240 సీట్లకు మించవని తాను ఆరోజే చెప్పానని గుర్తు చేశారు. ఇదే సమయంలో... తాను చెప్పినట్లే బీజేపీకి సీట్లు రావడంతో పాటు బీఆరెస్స్ కి ఒక్క లోక్ సభ స్థానం కూడా రాదని చెప్పినట్లు జరిగిందని చెప్పుకొచ్చారు.

## రాష్ట్రంలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..



**అక్షర విజేత, తెలంగాణ :** రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం నాడు నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. శనివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు పల్లె ఉన్నది వెలుగు లేదు

### -విలేమూన్ వద్ద నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు



**అక్షర విజేత, తాండూరు** తాండూర్ పట్టణంలోని విలేమున్ చౌరస్తాలో మెదక్ జిల్లా సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బుధవారం తాండూరుకు వచ్చి ప్రయాణికులతో సంగారెడ్డికి బయలుదేరింది 5 గంటల ప్రాంతంలో విలేమున్ చౌరస్తా వెళ్ళగానే బస్సు చెడిపోయి నిలిచిపోయింది బస్సులో ఉన్న ప్రయాణికులంతో వేరే బస్ కోసం గంటల తరబడి రోడ్డుపైన ఉండిపోయారు ఆర్టీసీ బస్సులు సక్రమంగా లేకపోవడం డొక్కు బస్సులుగా మారడంతో ఎక్కడపడితే అక్కడ బస్సులు చెడిపోతున్నాయి

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఆర్గానిక్ అగ్రికల్చర్

### వివిధ డిప్లమా కోర్సులు దరఖాస్తుల ఆహ్వానం




**అక్షర విజేత, తాండూరు** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు వివిధ డిప్లమా కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులు
అనగా డిప్లమా ఇన్ అగ్రికల్చర్, ఆర్గానిక్ అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం
కొరకు ఈనెల శనివారం 24.08.2024 రోజున ఉదయం 10:30 నిమిషాలకు ఎగ్జిబిషన్ సెంటర్ ఎదురుగా, వాటర్ టెక్నాలజీ సెంటర్, పి జె టి యస్, ఏ యు క్యాంపస్, రాజేంద్రనగర్ హైదరాబాద్,నందు నిర్వహించ బడును. కావున ఈ కోర్సుల్లో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు పదవ తరగతి, ఉత్తీర్ణులై ఉండాలి.
ఏకలవ్య ఫౌండేషన్ సేంద్రియ వ్యవసాయం పాలిటెక్నిక్

ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని
మరింత సమాచారం కొరకు **http://www.pjt-sau. edu. In%.**ను సంప్రదించ గాళారు.
సేంద్రీయ వ్యవసాయ కళాశాల జిన్గుర్తి కళాశాల యాజమాన్యం. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
మరింత సమాచారం కొరకు:
9154795531

# కాంగ్రెస్ రైతు రుణమాఫీ పెద్ద మోసం..



## చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..



**అక్షర విజేత / పరకాల ప్రతినిధి** రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని,రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు,అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు పరకాల పట్టణంలోని అంబెద్కర్ సెంటర్లో పరకాల,నడికూడా మండలాలు మరియు పరకాల పట్టణానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేళా కోట్లు,ఎస్ ఎల్ బి సి లో చెప్పింది 49 వేల 500 కోట్లు,కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900 కోట్లు,కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు.ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్లు 22 లక్షల రైతులకు మాత్రమే..మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రుణమాఫీ చేశామని డ్యాన్సులు చేస్తారు,ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తారు.ఈ పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారు,అదే తరహాలో రుణమాఫీ కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీ చేసింది.మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు.ఈ ఒక్క మాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ,రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు.రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం,ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ,కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.బ్యా%శీ%కుల చుట్టూ..అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారు.రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రెవెఅంత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు.రేపటి నుండి కాంగ్రెసోళ్లు ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి ఉన్నటుందన్నారు.అసలు ఈ ప్రభుత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా..? లేదా..?.ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం.స్థానిక ఎమ్మెల్యే గారికి నియోజకవర్గ రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే రుణమాఫీ చేయించాలని సూచించారు.

# గుంతలమయంగా మారిన గోధుమ గూడ రోడ్డు

**-ఎక్కడ చూసినా గుంతల రోడ్ల దర్శనం**

**-ప్రమాదాలకు నిలయమైన ప్రధాన రహదారులు**

**-పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న గోధుమగుడా రోడ్డు గుంతల మయంగా మారింది. వికారాబాద్ నుండి గోధుమ గూడ వెళ్లే రోడ్డు లో శ్రీధర్ ఫామ్ హౌస్ కంటే ముందు రోడ్డు గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మార్గం గుండా వివిధ గ్రామాలైన గోధుమ గూడ, ద్యాచారం, గొట్టుముక్కుల, సర్పన్ పల్లి, మోమిన్ కలాన్, మోమిన్ కుర్దు, జైదుపల్లి, తరిగోపుల, నాగారం తదితర గ్రామాలకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణం చేస్తూ ఉంటారు. గుంతల మయంగా మారిన రోడ్డు గుండా ప్రయాణించడానికి నరకం చూడవలసి వస్తుందని ప్రయాణికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం ప్రమాదాలు చోటు ఇన్ని ప్రమాదాలు జరిగిన కానీ రోడ్డును బాగు చేయాలనే ఆలోచన రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

# షరతులు లేకుండా రైతుకు రుణమాఫీ చేయాలి

**-రుణమాఫీ కాలయాపన చేయడం కోసం దరఖాస్తులు స్వీకరణ.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**



**అక్షర విజేత, తెలంగాణ** రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 60 శాతం రైతులకు రుణమాఫీ పోందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ వనపర్తి జిల్లా లో 45 శాతం రైతులకు మాత్రమే రుణం మాఫీ అయ్యిందని మూడు లక్షల డెబ్బై ఒక వేల మంది రైతులు అర్హులు జాబితాలో ఉంటే కేవలం 1 లక్ష 15 వేల మంది రైతులకు మూడు విడతల్లో కలిపి రుణమాఫీ జరిగింది అని మిగితా రెండు లక్షల ఏభై ఆరు వేల మంది రైతులు చేతుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పాస్ పుస్తకాలు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికలు, బ్యాంకులు చుట్టూ డెంగీ, చికెన్ గున్యా, వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాలు తో నడవలేని స్థితిలో తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజు కో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారు అని వ్యవసాయ శాఖ 31 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు గతంలో పహణినకల మీ పహణి ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణయ్య, నాయకులు వీ కృష్ణయ్య, కురుమయ్య, శ్రీనివాసులులి రైతులు పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణీ అన్నదాన కార్యక్రమం

**-మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ**






**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో మానవత కార్యాలయంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసినారు. పాఠశాలలోని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసినారు. జంగారెడ్డిగూడెం మానవతా కమ్యూనిటీ హాలు నిర్మాణానికి. 10, 000 విరాళాన్ని అందజేశారు. దేవరపల్లి జై కిసాన్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం వసతులు ఏర్పాటు చేసి వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసినారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**

**-జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు**



**అక్షర విజేత, నల్లజర్ల** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామంలో గురువారం స్థానిక శ్రీలక్ష్మి మల్టీ థియేటర్లో గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని. థియేటర్లో ఇంద్ర సినిమాను ప్రదర్శించారు. సందర్భంగా థియేటర్ వద్ద అభిమానులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు పాల్గొని బర్తడే కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నల్లజర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు చూడసాని



బాపిరాజు, కౌలూరి సత్తిబాబు, రుద్ర శ్రీనివాస్, ఉన్నమట్ల సత్య కిరణ్, అచ్యుత సాయి, ఉన్నమట్ల రమేష్ బాబు, పెనుమాక కిషోర్ బాబు తదితర జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, నల్లజర్ల** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ఆవపాడు గ్రామంలో అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తెలుగుదేశం నాయకులు, ,అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

**-గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ముళ్ళపూడి గంగాధర్**




అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో. గురువారం శ్రీ పద్మ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈకేవైసీ చేయించుకొని వినియోగదారుల సౌకర్యార్థం దేవరపల్లి హిందూస్తాన్ పెట్రోలియం శ్రీ పద్మ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ వారు గ్రామంలోని బస్టాండ్ వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్యాస్ కనెక్షన్ వుండి ఇప్పటిదాకా ఈకేవైసీ చేయించుకొని వారు శిబిరం వద్దకు వచ్చి కన్స్యూమర్ నెంబర్ తెలిపి వేలిముద్ర వేయించుకోవాలని నిర్వాహకులు ముళ్ళపూడి గంగాధర్ తెలిపారు

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏసీబీ అధికారుల దాడులు



అక్షర విజేత వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈ రోజున ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి, సిఐలు తిరుపతి, కృష కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఆలయంలోని లడ్డు తయారీ, అమ్మకం గోదాం అన్నదాన సత్రం,ధర్మశాలలు,ఆడిట్ తదితరవిభాగాల్లో అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఆలయంలోని పలు రికార్డులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. ఆలయంలోని వివిధ విభాగాల్లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు రికార్డులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు తనిఖీ రాత్రి వరకు కొనసాగనుంది.

# ఏలూరు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించిన గౌడ శెట్టిబలిజ సంఘం నాయకులు



అక్షర విజేత, ద్వారకాతిరుమల ఏలూరు జిల్లా, గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్తిపండు ఆధ్వర్యంలో ద్వారక తిరుమల మండల గౌడ శెట్టిబలిజ ఉప కులాలు కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల గౌడ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు మిడతా రామకృష్ణ ,కార్యదర్శి బోట్ల సాయి, పలిమెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పాలమాకులలో బదిలీపై వెళ్తున్న ఏఈఓ అజ్మీర్ అశోక్ కు సన్మానం



అక్షర విజేత నంగునూర్ : పాలమాకుల క్లస్టర్ లో ఏడు సంవత్సరాల ఆరు నెలలు గా పనిచేసి బదిలీలో వెళుతున్న ఏఈఓ అజ్మీర్ అశోక్ గారిని పాలమాకుల రైతు వేదికలో రైతుల తరఫున సన్మానించడం జరిగింది అదేవిధంగా కొత్తగా వచ్చిన ఏ ఈ ఓ చైతన్య మేడం వీధిలో చేరడం జరిగింది వారిని పలు రైతులు పరిచయము చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ మాజీ రైతు అధ్యక్షులు వెలుగుల ఐలయ్య పంచాయతీ సెక్రెటరీ అనిత రాములు మల్లేశం రవి రాజు పరశురాములు పలు రైతులు పాల్గొనడం జరిగింది.

# రైతుల పట్ల చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**-40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ ఫలాలు అందలేదు**

**-స్పీకర్ కు వచ్చిన రుణమాఫీ డబ్బులు రైతులకు ఎందుకు రాలేవు**

**-ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా లోని అన్ని నియోజకవర్గ మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించడం జరిగింది. అలాగే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ చౌరస్తా లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకులకి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు, ఒక్కో నాయకుడు ఒక్కోలా మాట్లాడటం చూస్తుంటే వారికి రుణమాఫీ పట్ల ఏమాత్రం అవగాహన లేదని ప్రజలకి స్పష్టంగా అర్థమైందన్నారు.

ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెప్తుంటే.. మంత్రులు మాత్రం ఒక్కొక్కరు ఒక్కో మాట చెప్పటంతో రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.ఓ వైపు ముఖ్యమంత్రి రుణమాఫీ చేసాము సంబరాలు చేస్కోండి అని చెప్తున్నారు, రైతులు రుణాలు మాఫీ కాకా స్వచ్ఛందంగా వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు, బ్యాంకు లా ఎదుట ధర్నాలు చేస్తుంటే అవేవి పట్టని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి పటానికి పాలాభిషేకాలు చేస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ నాయకులు ఒకసారి వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి రైతు రుణమాఫీ మీద నిజాలు, బ్యాంకు ల ఎదుట రైతుల గోసలు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు.రాష్ట్రంలో ఇంకా 40 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ ఫలాలు అందలేదన్నారు.రాష్ట్ర మంత్రులు చెప్పేదానికి రైతు రుణమాఫీకి ఎక్కడ పొంతన లేదన్నారు. ముందు రుణమాఫీ కోసం 49 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పిన కాంగ్రెస్ నాయకులు దాన్ని ఇప్పుడు కేవలం 7500 కోట్లకు సరిపెట్టారని ఈ విషయం స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారన్నారు.తెలంగాణ శాసన సభాపతి గడ్డంప్రసాద్ కుమార్ కు వచ్చిన రుణమాఫీ డబ్బులు రైతులకు ఎందుకు రాలేవని ప్రశ్నించారు. స్పీకర్ రైతు కావచ్చాని స్పీకర్ కు రావోద్దని మేము ఆనడం లేదని, ఆయన వాపసు ఇచ్చినప్పటికీ రైతులకు కూడా కాంగ్రెస్ చెప్పిన విధంగా రుణమాఫీ చేయాలన్నారు. అసెంబ్లీ ముందు తెలంగాణ విగ్రహాం పెట్టాలని బీఆర్ఎస్ ఆలోచిస్తే ఇప్పుడు అక్కడ తెలంగాణకు సంబంధం లేని వ్యక్తి విగ్రహాం పెడుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని పేర్కొన్నారు.షరతులు లేకుండా ఒకే దఫాలో రుణమాఫీ చేయాలని పేర్కొన్నారు.కేసీఆర్ కుటుంబంపై విమర్శలు మానుకోని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజల తరుపున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కమల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పడిగళ్ళ అశోక్,వికారాబాద్ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# గణపవరం గ్రామం ముఖద్వారా శం కుస్థాపన చేసిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత గణపవరం చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామంలో గణపవరం గ్రామ ప్రధాన రహదారి ముఖద్వారం శంకుస్థాపన గురువారం నాడు జారిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ గణపవరానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందన్నారు దానికి తగినట్లుగానే ఈ ఆర్చి ఉందాతనాన్ని ఇస్తుందన్నారు సుమారు 12 లక్షల రూపాయలతో గణపవరంగ్రామ ప్రజలు సొంతంగా నిర్మించుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ . తేళ్ల సుబ్బారావు గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు జంపని సత్యనారాయణ కెల్లంపల్లి అచ్చయ్య గాలి బుచ్చియ జంపని శ్రీనివాసరావు జంపని వెంకటేశ్వరరా వు కెల్లంపల్లినరసింహారావు తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత మరిపెడ:- అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్ అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గందశిరి రవి,మండల అధ్యక్షుడు సత్తార్ పాషాలు అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో షోయబుల్లాఖాన్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షోబుల్లాఖాన్ బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగడనుడు,నిర్భయ జర్నలిస్ట్,మత దూరహంకారానికి వ్యతిరేకి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరవీరుడు జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించారు పెత్తనానికి వ్యతిరేకంగా నైజాం రజాకార్ల భూస్వాములకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ షోయబ్ అక్షరమే ఆయుధంగా ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఎన్నో బెదిరింపులు వచ్చినప్పటికీ భయపడకుండా ప్రజా చైతన్యం కోసం, హైదరాబాద్ విముక్తి కోసం అలుపెరుగని పోరు కొనసాగించారు. ప్రజాస్వామ్య కాంక్షతో పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల కోసం జర్నలిజంలోకి వచ్చి కలంతో అప్పటి పాలకులను ఉక్కిరిబిక్కిరి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ముద్దుబిడ్డ షోయబుల్లాఖాన్ నేటి తరాలకు తెలియజేసే విధంగా పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గాడిపల్లి శ్రీశైలం,జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా,యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, జర్నలిస్టులు శ్రీనివాస్,వేణు,గోవర్ధన్,నాగేందర్, బోడపట్ల సతీష్ గౌడ్ , రవి,నాగరాజు,ఉపేందర్,సంజీవ్,శ్రీను,న ాగరాజు,శ్రీకుమార్, వెంకటేశ్వర్లు,శ్రీశైలం,ప్రవీణ్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజన కార్యక్రమం కవరేజ్ చేయాలనీ వినతి

**-సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం.**



అక్షర విజేత పటాన్చెరు : గుండెపోటు రాకుండా సిపిఆర్ ప్రథమ చికిత్స చేయాలి. ప్రతి విద్యార్థి, గృహిణి నేర్వాలి. టీచర్స్ నేర్చి విద్యార్థులకు నేర్పాలి. ఆకస్మిక మరణాలను నిలువరించవచ్చు.

కార్యక్రమం ప్రముఖ స్వచ్ఛంద సేవకులు ఖాదర్ మోహియుద్దీన్ నిర్వహించారు. ముఖ్య అతిథులు గా డాక్టర్స్ బృందం. మాజీ సర్పంచ్ లు గడ్డం శ్రీశైలం, ఉపేందర్, ఎల్లకొండ మల్లారెడ్డి, బ్రహ్మం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ లో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**-హాజరైన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి**



అక్షర విజేత పటాన్చెరు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పిజెఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చౌటకురి మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అపరిచిత వ్యక్తులకు పాత సెల్ ఫోన్స్ అమ్మ వద్దు - సైబర్ నేరాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు.**



అక్షర విజేత సిద్దిపేట : ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అజ్ఞాత వ్యక్తులు ఎవరైన పాత మొబైల్స్ లేదా పాడైన మొబైల్స్ కొంటాం అంటూ మీ దగ్గరికి వస్తె అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేశారు. సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు.

పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారు అని తెలియచేసారు.

ఇటువంటి సైబర్ కేటుగాళ్ల ముఠాల వల్ల అమాయక ప్రజలు తమ కష్టార్జితం ద్వారా సంపాదించిన డబ్బును కోల్పోతున్నారని కావున ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని సైబర్ నేరాలకు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రుణమాఫి కానీ రైతులు అధైర్యపడొద్దు

**-వరి ఏస్తే ఉరి అన్న ద్రోహులు ధర్నా చేయడం సిగ్గుచేటు.**
**-బిఆర్ఎస్ హయాం లోనే రైతులకు బేడీలు.**
**-కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు మేలు.**
**-రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడొద్దు.**
**-టెక్నీకల్ సమస్యతో కొందరికి రుణమాఫీ కాలే.**
**- అందరికి త్వరలోనే రుణమాఫీ చేస్తాం.**
**-డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్.**



అక్షర విజేత సిద్దిపేట : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు వరి వేస్తె ఉరి అన్న బిఆర్ఎస్ నాయకులూ రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలాడుతున్నరని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ మండిపడ్డాడు .

ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోకుండా, అధికారం పోగానే రైతుల పేరుతో ధర్నాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. 2014 సంవత్సరంలో బిఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి ,10సంవత్సరాలు కాలయాపన చేసి కనీసం మిత్తి పైసలు కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ధీ అన్నారు .పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ,రైతు రుణమాఫీ చేయక రైతులు ఇదేమని ప్రశ్నిస్తే, బేడీలు వేసి రైతులను వంచించింది రైతులు ఇంకా మర్చిపోలేదన్నారు .

బి ఆర్ ఎస్ నాయకులూ రైతుల పేరుతో ఎన్ని డ్రామాలాడిన ,పండి బోర్లిన రైతులు మిమ్ములను నమ్మే స్తేతిలో లేరన్నారు.రైతులను వరి వేయద్దని చెప్పిన కెసిఆర్ తను మాత్రం 150 ఎకరాలలో వరి ఏసిన విషయం రైతులు మర్చిపోలేదన్నారు .బిఆర్ఎస్ నాయకులూ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు విశ్వసించారన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ,రైతుల అభివృద్ధికి పనిచేస్తుందన్నారు .సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి ఒక్కకుటుంబనికి రుణమాఫీ చేస్తుందాన్నారు .కాని కొన్ని టెక్నీకల్ సమస్యల వలన కొందరికి రుణమాఫీ కాలేదన్నారు .త్వరలోనే అర్హులందరికి రుణమాఫీ ఐతాదన్నారు .ఏదైనా ఇబ్బందులు ఉంటే అగ్రికల్చర్ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు .

ఈ కార్యక్రమం లో చిన్నకోడూరు మండలపార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ , ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నలా రాజేష్, ఎస్ సి సెల్ మండల కన్వీనర్ కొమ్ము సంపత్, సీనియర్ నాయకులు పాకాల భూపతి రెడ్డి, మంత్రి సురేందర్, కొమ్ము కనకయ్య, మందపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# రెండు లక్షలు రుణమాఫీ చేయక పోతే రైతులే బుద్ధి చెప్పుతారు

**- రైతన్నలతో చెలగాటం ఆడొద్దు**
**- రైతన్నలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**- రుణమాఫీ చేయకపోతే పోరాటం ఆగదు**
**- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలం కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రైతు అరత ఉండి మాపి కాని రైతన్నలు మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వారితో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కలిసి ఖమ్మం, వరంగల్ హైవే మీద నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను మాయ మాటలు చెప్పి అన్నదాతల ఆగ్రహాన్ని చల్లార్చడానికి మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమైనయని అన్నారు. బ్యాంకర్ల తప్పిదం, సాంకేతిక కారణాల వల్లే రుణమాఫీ జరగలేదంటూ మంత్రులు నెపాన్ని బ్యాంకుల మీదికి తోసివేసే ప్రయత్నం చేయడంతో రైతన్నలు బ్యాంకుల మీదకు దండెత్తారు.

మాకెందుకు మాఫీ కాలేదంటూ బ్యాంకర్లను నిలదీస్తున్నారు. మాఫీ మోసంపై గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ధర్నాలకు దిగడంతో .2లక్షల రుణమాఫీ అమలు అస్తవ్యస్తంగా మారింది. అన్నారు సగం మందికి మాఫీ అయ్యి, మరో సగం మందికి కాకపోవడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణ మాఫీ కోసం వ్యవసాయ అధికారులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకులకు వెళ్తే అధికారులను కలువమని, అధికారులను కలిస్తే బ్యాంకులకు వెళ్లమని చెప్తున్నారని రైతులు వాపోతున్నారు. బ్యాంకర్ల తప్పిదాల వల్లే కొందరికి మాఫీ కాలేదంటూ మంత్రులు పదేపదే చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు బ్యాంకులకు క్యూకట్టారు. తమ రుణమాఫీ ఎందుకు కావట్లేదని సిబ్బందిని నిలదీశారు. పలు చోట్ల ధర్నాలు చేశారు. విధులను అడ్డుకున్నారు. తమకు ఆధార్కార్డ్, రేషన్ కార్డు, పట్టా పాస్బుక్ ఉన్నప్పటికీ రుణం మాఫీ కాకపోవడమేంటని ప్రశ్నించారు. ఏఈవో ఆఫీసులో తొలి, మలి విడుతల్లో రుణమాఫీ కాని రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులు చెల్లాచెదురుగా పడి ఉండడాన్ని చూసి రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ సింధూర మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్ వెంకన్న బిఆర్ఎస్ నాయకులు నలబోలు ప్రవీణ్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భారీ ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఒకసారి అలవాటు పడితే జీవితాలు దుర్భరంగా మారుతాయని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు ఎవ్వరూ బానిస కావద్దని, తల్లిదండ్రుల పడుతున్న కష్టాన్ని చూసుకుంటూ చదువుకోవాలని సూచించారు.

మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశం లోనైనా బతకవచ్చని తెలిపారు. మీరు ఉంటున్న ప్రదేశంలో కానీ మీకు తెలిసిన వారు కానీ ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కానీ అమ్ముతున్నట్లుగానే తెలిస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ మధ్యకాలంలో కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి వాటిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు.లోన్ యాప్,, లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో %శ్రీ% సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి. చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేసినచో అమౌంటు ఫ్రిజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు.నకిలీ లాటరీలు,నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట బాక్సులు,లోన్ యాప్ ,పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగేందర్ రెడ్డి,అధ్యాపకులు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శంషుద్దీన్, విజయ్, కళ్యాణ్, రవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సామవేదం వారిచే ప్రవచనాలు



**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల దేవస్థానం ధర్మిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24 నుంచి ప్రఖ్యాత ప్రవాచకులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ వారిచే గణేశగాథలు అనే అంశంపై ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ప్రతీరోజు సాయంకాలం గం. 7.00 నుండి గం.8.30ల వరకు నిర్వహించటం జరుగుతుంది మొత్తం 9 రోజులపాటు జరిగే ఈ ప్రవచన కార్యక్రమాలు సెప్టెంబరు 1వ తేదీతో ముగియనున్నాయి.

ఈ కార్యక్రమములో ప్రవాచకుల వారు పలు పురాణాలులోని గణపతి ఆవిర్భావ గాథలు, గణపతి తత్తం, గణపతి స్వరూపంలోని అంతరార్థాలు, గణపతి మహిమావిశేషాలు, మొదలైన అంశాలను తెలియచెబుతారు. ప్రవచనములో సందర్భానుసారంగా శ్రీశైలక్షేత్ర మహిమా విశేషాలను కూడా వివరిస్తారు.

# నవోదయకు దరఖాస్తు చేసుకోండి

## జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట** వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశముకొరకు ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఒక ప్రకటనలో కోరారు.

నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం 5 వ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, అభ్యర్థి ఫోటో మరియు అభ్యర్థి సంతకంను ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది.

దరఖాస్తు చేసుకోవడానికి 2024 సెప్టెంబర్ నెల 16వ తేదీ చివరి తేదీ అని, ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రవేశ పరీక్ష 18జనవరి ,2025 శనివారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాల లో నిర్వహిస్తామన్నారు. అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ నవోదయ గౌట్ ఇన్ చూడాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సంపూర్ణ రైతు రుణ మాఫీ చేసే వరకు ఉద్యమిస్తాం

## -నంగునూరు ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత



**అక్షరవిజేత నంగునూరు:-** నంగునూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులుతన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు నంగునూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ సంపూర్ణ రైతు రుణమాఫీ కోసం రైతులతో కలసి లినంగునూర్ మండల బి ఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలోపెద్దఎత్తున్నధర్నాఅనంతరంఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే సంపూర్ణ రైతు రుణమాఫీ కోసం చెయ్యాలని రైతులతో కలిసినంగునూర్ మండల ఏంఆర్ వో గారికి వినతి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో నంగునూర్ మండల నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి వేముల వెంకటరెడ్డి, రాగుల సారయ్య కోల రమేష్ గౌడ్ మైపాల్ రెడ్డి, కిష్టారెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటీసీలు రైతులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అన్నీ గ్రామల పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా, యూత్, విద్యార్థి నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు .

# రైతులకు రుణమాఫీ అమలు కాకపోవడంపై భగ్గుమన్న బిఆర్ ఎస్ పార్టీ.ఖానాపురం మండల శాఖ

- ఖానాపురం మండల కేంద్రంలో భారీ ధర్నా..
- అర్హతలున్న రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే..



**అక్షర విజేత నర్సంపేట /** మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య- కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో ఆంక్షలు పెడుతూ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంపై, తెలంగాణ తల్లి విగ్రహం పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు... తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడం పై ఖానాపురం మండల కేంద్రంలో భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతులకు రుణమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతూ రాష్ట్రంలో సగం మందికి కూడా అమలు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు. ముఖ్యమంత్రి మాట, మంత్రుల మాట పూటకో మాట లెక్క ఉందని అన్నారు. ఆగస్టు నెల పూర్తవుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖానాపురం మండలంలో 4600 మంది పైచిలుకు రైతులు రైతు రుణమాఫీకి అర్హులుగా ఉంటే దీనిలో సగం మందికి కూడా రుణమాఫీ అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ తరఫున రైతులకు అండగా నిలబడి ధర్నా కార్యక్రమాలను,నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ సదర్ లాల్, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మేకల కుమారస్వామి, భూషబోయిన రాజు మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్,తక్కలపల్లి బాబురావు,గుగులోతు సుమన్,భాష బోయిన ఐలయ్య,కందిక నరేష్, మాజీ ఎంపిటిసి బోడ పూలు నాయక్, బిసి సెల్ అధ్యక్షులు కోరే సుధాకర్ మైనార్టీ అధ్యక్షులు ఎండి హజార్ మచ్చిక అశోక్ షేక్ యాకూబ్ పాషా బందారపు శ్రీనివాస్ ముచ్చ యాదగిరిరావు బోడ దేవేందర్, పైండ్ల యాదగిరి వల్లెపు శ్రీనివాస్, గుగులోతు బాలు నాయక్,చెన్నూరు సత్యం విజయ డైరీ పాల కేంద్రం చైర్మన్ పరుచూరి నరేంద్ర, వేములపల్లి పూర్ణచంద్రరావు, కర్ర కృష్ణారెడ్డి, భూక్య వెంకన్న, నేలమరి నాగరాజు అల్లావుద్దీన్, పట్టాపురం రాజకుమార్, భూస అశోక్, నాగుల్ మీరా, గుడిపూడి నాగేశ్వరరావు సిద్ది సత్యనారాయణ,గులాం మహమ్మద్, సుధగాని మురళి, పోతురాజు కర్ణాకర్, కర్రె రమేష్, పసునూరి నరసయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, భాషబోయిన చంద్రయ్య, నారగాని వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, దుగ్యాల రాజేశ్వరరావు, అన్నబోయిన శ్రీను,బైరి యాకయ్య, నాదెండ్ల సురేష్,వేములపల్లి ప్రవీణ్,దేశగాని సతీష్, బానోత్ బిక్షపతి, అన్వర్ పాష,చీమల సత్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన 'పిడికెడు' బియ్యం అందజేత

**అక్షర విజేత సిద్దిపేట** మూడు నెలల నుంచి 'పిడికెడు' బియ్యం పేరిట వసూలు చేసిన 100 కిలోల బియ్యాన్ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రసాదం కొరకు ఆలయానికి గురువారం అందజేసినట్టు సిద్దిపేట వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు మర్యాల వాణి తెలిపారు. వాణి మాట్లాడుతూ.. మహిళా మణులు అందరూ కలిసి ఒక బృందంగా ఏర్పడి బియ్యం జమ చేశారన్నారు. సేకరించి అందించిన బియ్యాన్ని భక్తులకు ప్రసాదం రూపంలో అందివ్వాలని ఆలయ కమిటీ వారిని కోరారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే భూకబ్జాలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్యంతోనే కబ్జాలు కొనసాగుతున్నాయని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యక్రమ కోఆర్థినేటర్ గోలెం వెంకటేశం అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కోట్ల రూపాయలు విలువచేసే3 భూములు అన్యాక్రాంతమవు తున్నప్పటికీ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు.

భూనిర్వాసితుల కోసం కేటాయించిన సర్వేనెం143, సర్వేనెం 147/2, తహసీల్దార్ కార్యాలయం మరోస్థలం కబ్జా అయ్యిందన్నారు.

# మందమర్రి మున్సిపల్ ఆఫీసులో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర విజేత మందమర్రి** మందమర్రి మున్సిపాలిటీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్ .కుమార్ దీపక్. కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రజా పాలన సహాయ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు తదుపరి వార్డ్ నెంబర్ 1, 2 యాపల్, రామాలయం వీధిలో పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేయడం జరిగింది. అలాగే వార్డు నెం.18 గాంధీనగర్ ఏరియాలో, వార్డు నెంబర్ 14 మార్కెట్ ఏరియాలో గల సింగరేణి జి.వి.పి. గార్బేజి వద.రేబుల్ పాయింట్స్ తనిఖీ మరియు వార్డ్ నెంబర్ 8 లోని 3వ జూన్ పోచమ్మ గుడి దగ్గరలోని గార్బేజి పాయింట్లును తనిఖీ చేసి వెంటనే తొలగించాల్సిందిగా సింగరేణి అధికారులను ఆదేశించడం జరిగింది.

# షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద స్వస్తితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించగా, కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాధుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సాయి మందిరంలో ధ్యానం ఆచరించారు. సాయి ట్రస్ట్ వారు వచ్చిన భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



# అందరికి రుణ మాఫీ చేయాల్సిందే మాజీ ఎమ్మెల్సీ



**అక్షర విజేత సిద్దిపేట** ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ డిమాండ్ చేశారు బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు సిద్దిపేట డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు కేసులు, ఉద్యమాలు కొత్తకాదని అన్నారు. రైతులందరికి రుణమాఫీ జరిగే వరకు పోరాటం ఆగదన్నారు.

## కాగజ్ నగర్లో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాగజ్ నగర్ లో చోటుచేసుకుంది. సర్ సిల్క్ ఏరియాలో నివాసముంటున్న శివప్రసాద్ ఎస్పిఎమ్ పేపర్ మిల్లులో ఉద్యోగం చేస్తున్నాడు. పదేళ్ల క్రితం వివాహం కాగా అతని భార్య అనివార్య కారణాల వల్ల భార్య పుట్టింటికి వెళ్లి పోయింది. ఈక్రమంలో మద్యానికి బానిసైన శివప్రసాద్ గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అంజయ్య తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**అక్షర విజేత నంగునూర్:-** నంగునూరు మండలం రాజుగోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల సమయంలో రాజగోపాల్పేట ఎస్సై ఎండి ఆసిఫ్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నంగునూరు మండలం కేంద్రం లో నంగునూర్ గ్రామానికి చెందిన కోలా ప్రభాకర్ గౌడ్ బద్దుల యాదగిరి అను ఇద్దరు వారి 2 ట్రాక్టర్లలో ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా నంగునూర్ వాగు నుండి ఇసుక తరలిస్తుండగా నంగునూర్ శివారులో పట్టుకొని పీఎస్ కు తీసుకువచ్చి సుమోటో కేసు నమోదు చేయనైనది

## పేద ప్రజలకు అండగా ఉంటా గుర్రపు మచ్చేందర్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్దశంకరంపేట పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందే విధంగా ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తానని గుర్రపు మచ్చందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చందర్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన అలిగే భూమయ్య ఇల్లు రెండు రోజుల క్రితం భారీ వర్షంతో కూలిపోవడంతో వారి కుటుంబాన్ని కలిసి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించాడు. పేద ప్రజలకు అన్ని రకాలుగా మా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నమ్లిమెట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎంఎ బాసిత్, ఫౌండేషన్ సభ్యులు, గుర్రపు శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు సంగన్నగారి ప్రభు, బోండ్ల లక్ష్మీనారాయణ, జక్క కిషన్, తదితరులున్నారు.

## బాసర ఆర్జీయూకేటీలో రక్తదాన శిబిరం

**అక్షర విజేత నిర్మల్** జిల్లా ప్రతినిధి ఆర్జీయూకేటీ బాసరలో ఈ రోజు రక్తదాన శిబిరాన్ని ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మల్ జిల్లా సహకారంతో ఆర్జీయూకేటీ బాసర హెల్త్ సెంటర్ నందు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ఈ 3, ఈ 4 విద్యార్థులు మరియు అధ్యాపకులు హాజరయ్యారు. ఈ శిబిరంలో 45 కు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్స్ డాక్టర్ పావని, మహేష్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు అధ్యాపక బృందం ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్స్ మాట్లాడుతూ వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ సూచనతో కార్యక్రమం నిర్వహణ జరిపామని తెలిపారు. కెమికల్ డిపార్ట్మెంట్ చెందిన రామరాజు అనే అధ్యాపకుడు 15వ సారి రక్తదానం చేయడం ఎంతో గొప్పదని తెలిపారు.రక్తదానం ఒక గొప్ప మానవతావాద చర్య అని, ప్రతి ఒక్కరూ తమ వంతు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహకులు హెల్త్ సెంటర్ ఇన్చార్జ్ నరేందర్ నాయక్,



ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ రమాదేవి, సిబ్బంది భాస్కర్ రెడ్డి, సాయినాథ్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రాకేష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విజయ్ యాదవ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**అక్షర విజేత నిర్మల్** జిల్లా గురువారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్, బయటి రోగుల విభాగం, మందుల గది, టీకాల గదిలో సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికీ అసౌకర్యం కలగకుండా అవసరమైన బెడ్స్, మందులు, ఇతర వైద్య పరికరాలు నిరంతరం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలనను కచ్చితంగా పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సమన్వయం చేసుకుంటూ ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రిలో టీవీని ఏర్పాటు చేసి పౌష్టికాహారం, పరిశుభ్రత, గర్భిణీల ఆరోగ్యం తదితర అంశాలపై



అవగాహన కల్పించే విధంగా వీడియోలను ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎచ్ ఎన్ నోడల్ అధికారి డా. సౌమ్య, వైద్యులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పంతుళ్లు...అయినా సక్రమంగా రారు.?

**-ఆ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు .. అందుబాటులో ఉండని ఉపాధ్యాయులు.**

**-జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.**



**అక్షర విజేత నిర్మల్ జిల్లా,భైంసా :** ఆ పాఠశాలలో ఉన్నదే ఇద్దరు పంతుళు ...అయినా వారు కూడా సక్రమంగా రావడం లేదు. దాంతో స్కూలుకు తాళం వేసి ఉండటంతో విద్యార్థులు వచ్చి తిరిగి ఇందిదారి పట్టారు. ఈ ఘటన గురువారం భైంసా మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... భైంసా మండలం ఖత్గాం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ఓ ఉపాధ్యాయురాలు ఆరోగ్య సమస్యలతో ప్రధాన ఉపాధ్యాయులకు చెప్పి సెలవులో ఉండగా, ప్రధానోపాధ్యాయుడు మాత్రం పై అధికారులకు సమాచారం ఇవ్వకుండానే సెలవు తీసుకున్నాడు.దీంతో పాఠశాల తెరిచే ఉపాధ్యాయులు లేక అక్కడికొచ్చిన విద్యార్థులు కొద్ది సేపు పక్కన ఉన్న అంగన్వాడీలో ఉండి ఇంటి ముఖం పట్టారు. పాఠశాలకు తాళం వేసి ఉండడం గమనించిన తాజా మాజీ సర్పంచ్ రాజు. భైంసా ఎంఈఓ సుభాష్ కి ఫోన్? చేయగా కాంప్లెక్స్ పరిధి హెచ్ఎం కి కాల్ చేయాలంటూ సూచించారు. కాంప్లెక్స్ పరిధి హెచ్ఎం కి కాల్ చేసి ఉపాధ్యాయుని గై హాజర్ పై వివరాలు కోరగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ పేర్కొన్నారు. దాంతో ఉపాధ్యాయులు రాలేదంటూ స్థానికులు చెప్పే వరకు అధికారులకు తెలియకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం :** ఎంఈఓ సుభాష్ ఎలాంటి సమాచారం లేకుండా పాఠశాలకు గైహాజరైన ప్రధానోపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, ముందస్తు సమాచారం ఇస్తే ప్రత్యేక ఉపాధ్యాయుని నియమించే వాళ్లమని ఎంఈఓ సుభాష్ పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 5 మందికి రూ. 8,500/- వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 8,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

-ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ పిలుపు మేరకు

-నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం



**అక్షర విజేత నర్సంపేట/** రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(22.08.2024) అంబేద్కర్ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి ధర్నా ప్రారంభం చేయడం జరిగింది తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నాను ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఏలాంటి ఆటంకాలు లేకుండా అందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనుకకు తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు హెచ్చరించినారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, బి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎండి పాషా దేవుడు తిరుమల సదానందం గందె రజిత చంద్రమౌళి రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ముఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు క్లస్టర్ ఇన్చార్జులు మచ్చిక నరసయ్య, మోటూరి రవి, తాళ్ల పెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కుమ్ముల కరుణాకర్ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి బాబు పైసా ప్రవీణ్ ఆబోతు రాజు రాయరాకుల సారంగం రావుల సతీష్ పెరమండ్ల రవి పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి పి వెంకటేశ్వర్లు దొంగల సురేష్ శివరాత్రి స్వామి మేడిద శ్రీనివాస్ పట్టణ పార్టీ నాయకులు తోట సుదర్శన్ సాంబయ్య, పట్టణ యువజన సంఘం నాయకులు తరిగొప్పుల రణదీష్, పట్టణ సోషల్ మీడియా ఇన్చార్జ్ నల్ల రవీందర్ అన్ని గ్రామాల మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్స్ మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు మండల నాయకులు పట్టణ నాయకులు అన్ని అనుబంధ సంఘాలు, వార్డు అధ్యక్షులు కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండలం లోని శనిగరం క్రాస్ రోడ్డు ఎన్హెచ్ 365 ధర్నా

-నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డా బానోతు సారంగపాణి



**అక్షర విజేత నర్సంపేట/** నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ మండలం లోని శనిగరం క్రాస్ రోడ్డు దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది మండలం లో 35 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ జరగలేదు.అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి వెంటనే రైతులు అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి.. అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు రాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో మండలం లో ధర్నా కార్య క్రమం చేపట్టడం జరిగింది. కావున ఇట్టి నిరసన కార్యక్రమా నికి మండలం లోని రుణ మాఫీ కానీ రైతులు పార్టీ లకు అతీతంగా హాజరై కార్య క్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని మండల పార్టి అధ్యక్షుడు డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని గుర్తు చేశారు.. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చే విధంగా మండల కేంద్రంలో శనిగ రం క్రాస్ రోడ్డు ఎన్ హెచ్ 365 దగ్గర ధర్నా కార్యక్రమము నిర్వహించడం జరిగింది . రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు టిఆర్ఎస్ మండల పార్టి తరపున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ ఇన్చార్జి లు గందే శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, మండల పార్టీ ప్రచార కార్య దర్శి గండు శ్రీధర్,అకుల సాంబ రావు, పాక్స్ వైస్ చైర్మన్ తక్కళ్ల పల్లి మోహన్ రావు,బట్టు సాంబయ్య, బోట్ల పవన్ తో పాటు అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, మండల పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టి ముఖ్య నాయకులు,పాక్స్ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, లతో పాటు అన్ని గ్రామాల రైతులు నిరసన కార్యక్రమం లో పాలుగొన్నారు.

# ఆంక్షలు లేని 2 లక్షల రుణమాఫీ రైతుకు ఇవ్వాలి



**అక్షర విజేత కల్వకుర్తి** కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో ఆంక్షలు విధిస్తూ రైతులను మోసం చేస్తున్న తీరును బిఆర్ఎస్ పార్టీ గమనించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం కల్వకుర్తి నియోజకవర్గంలో మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ అధ్యక్షతన పెద్ద ఎత్తున నిరసనకు దిగారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ విచ్చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై రేవంత్ సర్కార్ పై తీవ్ర విమర్శలు చేశారు ముఖ్యంగా రైతులను మోసం చేస్తున్న తీరును రైతులు గమనిస్తున్నారు రుణమాఫీలో పూర్తిగా విఫలమైంది అలాగే మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు 6 గారడీలు తప్ప విధివిధానాలు రూపకల్పనలో పూర్తిగా విఫలమైంది రైతులకు ఆంక్షలు లేని రుణాలు రెండు లక్షల రుణమాఫీ అయ్యేంతవరకు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమిస్తూనే ఉంటా%శీ% అని పేర్కొన్నారు అనంతరం స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం రెడ్డి మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ సునీత కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పోలేపల్లి మాజీ ఎంపీటీసీ ధోనాదుల కుమార్ బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఎలాంటి షర్తులు లేకుండా వ్యవసాయ రుణమాఫీ చేయాలి

-ప్రభుత్వం పైన పోరాటం ఆగదు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల కేంద్రంలో గురువారం నాడు హత్నూర తహసిల్దార్ ఆఫీస్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం బిఅరెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారని హెద్దేవ చేశారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆందోళనకు గురి చేయటమేమిటనీ ప్రశ్నించారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ 30 శాతం చేశారని, రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక మాట, మంత్రులు మరో మాట చెప్తున్నారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు హత్నూర మండల పక్షాన ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తాం, రైతన్నలకి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి తరపున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రైతులకిచ్చిన 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కేసీఆర్ పాలన లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అమలు కానీ హామిలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ప్రజలను భ్రమలో పెట్టి ఓట్లు వేయించుకుందని అన్నారు. రైతుల పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఋణ మాఫీ కానీ రైతులు రోడ్లు ఎక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ ఎగ్గొట్టే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ ఉందని హెద్దేవా చేశారు. కేసీఆర్ రూ 17 వేల కోట్లు ఇస్తే ఒక లక్ష రుణమాఫీ అయింది, కేసీఆర్ రైతుల పక్షపాతని రైతుల రుణమాఫీ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటిల అమలు కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు.

రైతు భీమా పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇంత వరకు రెన్యూవల్ చేయలేదని అన్నారు. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ తప్పిదాలను బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు వివరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, మాజీ ఎంపిపి నరసింహులు, వైస్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీలు పండుగ రవికుమార్, మాజీ సర్పంచులు మాయిని శ్రీకాంత్, వీరేశం గౌడ్, భాస్కర్ గౌడ్, సుధాకర్, మాజీ ఎంపీటీసీలు కుంట మీది వీరేశం, సురేష్ గౌడ్, కృష్ణ గౌడ్, అజ్జు, మేరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ లు గుండా రాములు, మల్లేశం, నీరుడి యాదగిరి, చెక్క రాజు మండల పార్టీ నాయకులు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాజేడు వాలీబాల్ పోటీల్లో మొదటి స్థానం సాధించిన కొంగల జట్టు



**అక్షర విజేత వాజే డు** ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామీణ యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో కొంగాల జట్టు మొదటి స్థానం సాధించింది అలాగే మురుమూరు జట్టు రెండో స్థానం వాజేడు చెట్టు మూడో స్థానంలో నిలిచింది ఈ మేరకు గురువారం ఉదయం నూగురు వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి కుమార్ గెలుపొందిన వాలీబాల్ జట్లకు అభినందన్ తెలిపారు టోర్నీ విజయవంతం చేసినందుకు క్రీడాకారులను అభినందించారు గ్రామీణ యువత మాదకద్రవ్యాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు గ్రామీణ క్రీడలుకార్యక్రమంలో వెంకటాపురం సిఐ బి కుమార్,వాజేడు ఎస్ఐ హరీష్,సిఆర్పి ఎఫ్ డీస్పీ సతీష్,పోలీస్ స్టేషన్ సిబ్బంది, పేట్ నవీన్, సతీష్ పాల్గొనడం జరిగింది.

## దళిత బిడ్డ పెళ్లి కి ఉప్పల ఫౌండేషన్ చేయూత



అక్షర విజేత, ఎల్బీ.నగర్ గురువారం నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన ( ఎస్సి మాదిగ సామాజిక వర్గం) మోటం గణేష్ జగదాంబ గార్ల కుమార్తె మౌనిక వివాహానికి పూస్తే మట్టెలు చీర,గాజులు ను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే మట్టెలు,చీర, గాజులు అందిచడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కావెలి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ జాదవ్. కు గణ సన్మానం.




అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి భైంసా ఏరియా హాస్పిటల్ లో పేరుపొందిన డాక్టర్ అనిల్ జాదవ్ సాధారణం బదిలీల్లో భాగంగా పదోన్నతిపై ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి లో సూపర్డెంట్ గా వచ్చిన డాక్టర్ అనిల్ జాదవ్ కు ముధోల్ వి డి సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ముధోల్ మండలంతో పాటు చుట్టూ ఉన్న మూడు మండలాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, కోరారు పలు వసతులు కల్పించాలని కోరడం జరిగింది.గ్రామస్తుల డాక్టర్ అనిల్ మాట్లాడుతూ గ్రామ ప్రజల మద్దతు ఉంటే తప్పకుండ అన్నియు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ అనిల్ జాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేష్, విడిసి అధ్యక్షులు గుంజల నారాయణ,మైత్రి సాయినాథ్, మాజీ సర్పంచ్ అనిల్, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, భాస్కరోళ్ల లవణ్,సారథి రాంకీ, రూమ్మోళ్ల సాయి,శంకర్,జీవన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ను ఢీ కొట్టిన లారీ ఇద్దరికి గాయాలు





అక్షర విజేత కొండపాక కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి శివారులో రాజీవ్ రహదారి పై గురువారం కారు ను లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

కరీంనగర్ జిల్లా చొప్పదండి గ్రామానికి చెందిన శ్రీధర్ ( 28), కు స్వల్ప గాయాలు కాగా భార్య నవీన (25) ఇద్దరు భార్యాభర్తలు కారులో హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో తిమ్మారెడ్డి పల్లి హెూటల్స్ వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న లారీ యూ టర్న్ తీసుకొని కారును బలంగా ఢీ కొట్టింది.దాంతో కారులో ఉన్న శ్రీధర్ , నవీనకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్,పైలట్ శ్రీనివాస్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమిక చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వీరు హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు.

# బేషరతుగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**-పేట జిల్లా మాజీ ఎమ్మెల్యే, ఎస్. రాజేందర్ రెడ్డి.**

**-పాల్గొన్న మరికల్ బి.ఆర్.ఎస్ మండల నాయకులు..**



అక్షర విజేత / మరికల్ నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్యనారాయణ చౌరస్తా వద్ద గురువారం నిర్వహించిన రైతు రుణ మాఫీ ధర్నా కార్యక్రమములో మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతు,కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేశామని చెప్పుకుంటున్న 2లక్షల రుణమాఫీ పూర్తి అబద్ధమని, మేనిఫెస్టోలో మాటిచ్చినా అతిపెద్ద మోసమని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆందోళనలు, నిరసనలు ప్రారంభం అయ్యాయని వారన్నారు.బ్యాంకుల చుట్టూ,అధికారుల చుట్టూ తిరుగుతూ రైతులు మోర పెట్టుకుంటున్నా వారిని ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు..డిసెంబర్ 9 వ తేదిన ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ అన్నా మీరు దానికి భిన్నంగా పనిచేశారని వారు ఎద్దేవా చేశారు. మొన్న ఆగస్ట్ 15వ తేది వరకు అందరికి రుణమాఫీ చేస్తాం అని చాలామందికి రుణమాఫీ కాకపోవడం హాస్యాస్పదమన్నారు. లేనిపోని ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేశారని అన్నారు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కంటాక్స్ అని, రుణ మాఫీ చేయలేదు. అలాగే రైతు బంధు డబ్బులు ఎగ్గొట్టి రుణమాఫీకి వాడుకున్నారని వారు గుర్తు చేశారు.ఇక రైతులకు రైతు బంధు లేనట్టేనా? అర్హులైన రైతుల్లో పావు శాతం మందికి కూడా మాఫీ కాలేదని ఆయన అన్నారు.రుణ మాఫీ మొత్తం అయ్యిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు ప్రగాల్బాలు పలుకుతుంటే మరోవైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదంటూ,ఇంకా కొనసాగుతుందని చెప్పుకొంటూ వస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయంపై ఏదో ఒకటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే రాబోయే రోజుల్లో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పట్టణ,మండల కమిటీ మెంబర్లు, రైతుబందు సమితి కమిటీలు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా సంకష్టహర చతుర్థి



అక్షర విజేత కొండపాక కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో గురువారం నాడు సంకష్టహర చతుర్థి వేడుకలు క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా శ్రీ విజయదుర్గా మాతకు విశేష పూజలు నిర్వహించారు అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు తర్వాత గణపతికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు సిరిపురం శివకుమార్ దంపతులచే గోపూజా కార్యక్రమం నిర్వహించారు గణపతి అధర్వశీర్ష పారాయణాలు జరిగాయి.సాయంత్రం ఐదు గంటలకు గణపతికి విశేష పూజలు నిర్వహించి సహస్ర మోదక హవనం చేశారు.తర్వాత పూర్ణాహుతి వేదమంత్రోచ్ఛారణల మధ్య భక్తుల జయధ్వానాలతో జరిగింది తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో మోహన కృష్ణ శర్మ వేదవ్యాస శర్మ లక్ష్మణ రావు వైదిక కార్యక్రమాలు నిర్వహించగా క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు నరసింహ రెడ్డి శ్రీశైలం,మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మెగాస్టార్ చిరంజీవి నిత్య విద్యార్థి ... అలసిపోని నిత్య శ్రామికుడు

**-కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్భాంధవుడు**

**-జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట చిలకలూరిపేట: మెగాస్టార్ చిరంజీవి నిత్య విద్యార్థి అని, . ఇప్పటికీ అలసిపోని నిత్య శ్రామికుడని, చిరంజీవి స్ఫూర్తితో పాఠాలు నేర్చుకుందామని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను బాలాజి కార్యాలయంలో మెగా అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బాలాజి మాట్లాడుతూ దశాబ్దాలుగా చిత్రసీమను ఏలుతున్న రారాజుని, ఎంతో మందికి స్ఫూర్తి మెగాస్టార్ చిరంజీవిని తెలిపారు. తెలుగు ప్రజలకు అన్నయ్యగా మారిన చిరు అభిమానుల కోసం ఎప్పుడూ ముందుంటారన్నారు. చిరంజీవి కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్భాంధవుడని వెల్లడించారు.

అభిమానులను సేవా మార్గం పట్టించారు

అభిమానులు తనను అభిమానించటమే కాదు. ప్రజలకు అపన్న హస్తం అందించాలని చిరంజీవి ఆశిస్తారని వెల్లడించారు. మెగాభిమానుల్లో సేవాస్ఫూర్తిని నింపి నడిపించే దీపం చిరంజీవి అని, ఆయన సైతం కేవలం హీరోగానే కాదు.. సామాజిక సేవలోనూ చిరు ముందుంటారని వెల్లడించారు. ముఖ్యంగా సినీ కార్మికులకు.. నటీనటులకు తనవంతు సాయం చేస్తూ వారిని కష్టాల్లో ఆదుకుంటారని గుర్తు చేశారు. మెగాభిమానులకు సేవా స్ఫూర్తిని నింపి, తాను ఎంచుకున్న సేవా మార్గంలో రక్తదానం, నేత్రదానం, అనేక సేవలు చేసి ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేశారని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో తానెప్పుడూ ముందుంటానని, అత్యవసర సమయాల్లో వారిని ఆదుకునేందుకు ఎంతటి స్థాయికి వెళ్లేందుకైనా వెనకాడనని చెప్పిన గొప్ప మనిషి మెగాస్టార్ చిరంజీవి అరంరాకె, . సినిమాల్లో తనను ఆదరించి ఉన్నత స్థితికి చేర్చిన ప్రజలపట్ల చిరంజీవి గారు చూపే నిబద్ధత ఇదిని., ఆయన అభీష్టాన్ని అర్థం చేసుకుని వెన్నుదన్నుగా నిలిచింది మెగాభిమానులని గుర్తు చేశారు. రక్తం అందక ఎవరూ మృతి చెందకూడదనే సదాశయంతో రక్తదానం చేయాలని పిలుపునిచ్చిన చిరంజీవి మాటే శాసనంగా మెగాభిమానులు నిత్యం రక్తదానం చేస్తూనే ఉన్నారని వెల్లడించారు. జనసైనికులు, మెగా అభిమానులు చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహిర్నిశలు చేయాలని పిలుపు నిచ్చారు.

# నిజ జీవితంలో కూడా ప్రజల హృదయాల్లో చిరంజీవి మెగాస్టారే : ప్రత్తిపాటి

## -చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు



**అక్షర విజేత చిలకలూరిపేట** స్వయం కృషితో భారతదేశ చలనచిత్ర పరిశ్రమలోనే మెగాస్టార్‌గా ఎదిగిన సినీనటుడు చిరంజీవి నిజ జీవితంలో కూడా ప్రజల హృదయాల్లో విజేతగా నిలిచారని కొనియాడారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఒకవైపు నటన, మరోవైపు సేవా కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదం పంచడంతో పాటు అదే ప్రజలకు ఎప్పుడు అవసరమైనా నేను ఉన్నానంటూ నిలబడ్డారని అన్నారు. రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేశారన్నారు ప్రత్తిపాటి. పార్టీలు, ప్రభుత్వాలకు అతీతంగా అజాతశత్రువుగా అందరితో అన్నయ్య అని పిలిపించుకుంటూ అందరవాడిగా ఉన్నారని ప్రసంశించారు. గురువారం ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదినం సందర్భంగా చిలకలూరిపేట వీరముష్టి కాలనీలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన, చిరంజీవి అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. చిరంజీవి పేద ప్రజల పక్షపాతి అని, పేదల జీవితాల్లో ఒక మార్పు కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి మెగాస్టార్ అని తెలిపారు. చిరంజీవి నిండునూరేళ్లు మంచి ఆరోగ్యంతో పేదల కోసం నిరంతరం ప్రజా సేవలో ఉండాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం చిలకలూరిపేట డిపో నుంచి రెండు నూతన బస్సులను ప్రారంభించినట్లు తెలిపారు. ఇదే సందర్భంగా విశాఖ అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన ఘటనపై స్పందించిన ప్రత్తిపాటి వైకాపా వాళ్లు ఇలాంటి విషాదాన్ని కూడా స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం దారుణమన్నారు. ఇది వారి స్వర్థ రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు.

జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని, ఫార్మా కంపెనీలో 17 మంది చనిపోవడం చాలా దిగ్భ్రాంతికరమని విచారం వ్యక్తం చేశారు. చంద్రబాబే నేరుగా వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.కోటి చొప్పున పరిహారం కూడా ప్రకటించారన్నారు. కంపెనీ యాజమాన్యం కూడా ముందుకొచ్చి మృతులు, బాధితుల కుటుంబాలకు ఇంకా ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, ఆ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అర్హులు ఉంటే వారిని ఉద్యోగాల్లోకి తీసుకొని వారికి అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా రియాక్టర్ పేలుడుకు సంబంధించినది ఘటనలు గతంలో చాలా జరిగాయని, అవే పునరావృతం అవుతున్నాయన్నారు. ఈ రియాక్టర్ పేలుళ్లను ఎలా నియంత్రించాలి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం గానీ కంపెనీల యాజమాన్యం గానీ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల జీవితాలు బలికాకుండా పేలుడుకు అవకాశం లేని రియాక్టర్లను ఏర్పాటు చేయాలని, ఆ దిశగా కంపెనీల యాజమాన్యాలు కూడా ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు.

# సిద్దిపేట భరోసా సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర భరోసా సెంటర్ ప్రాజెక్టు మేనేజర్ రేంజి జార్జి జోసెఫ్




**అక్షర విజేత సిద్దిపేట** ఫోక్సో లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న భరోసా సెంటర్లు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు సెంటర్లో ఉన్న ఈక్విట్మెంట్ పిల్లలు ఆడుకోవడానికి కేటాయించిన వస్తువులు ఉన్న ఫర్నిచర్ ను ఫర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అన్ని భరోసా సెంటర్ల కంటే సిద్దిపేట భరోసా సెంటర్ ఆహ్లాదకరంగా ఉందని సిబ్బందిని అభినందించారు.

భరోసా సెంటర్ కు కావలసినంత ఫర్నిచర్ త్వరలో అందజేస్తామని తెలిపారు. త్వరలో సిబ్బందిని కూడా పెంచుతామని తెలిపారు. నమోదు అవుతున్న కేసుల గురించి తెలుసుకున్నారు. భరోసా సెంటర్ కు వచ్చే పిల్లలకు మహిళలతో వారి మనోభావాలు దెబ్బతీయకుండా మర్యాదగా మాట్లాడి వారు సమస్యలు పరిష్కరించాలని వారికి కావలసిన లీగల్ సపోర్ట్ అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఫోక్సో కేసులలో శిక్షల శాతం పెంచాలని సిబ్బందికి సూచించారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భరోసా సెంటర్ అందిస్తున్న సేవలను తెలుసుకొని సిబ్బందిని అభినందించారు. ఒక్సో కేసులలో శిక్షల శాతం పెంచే విధంగా బాధితులను మోటివేట్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది వినోద కోఆర్డినేటర్ మరియు కౌన్సిలర్, సౌమ్య లీగల్ సపోర్ట్ పర్సన్, హరిత రెడ్డి సపోర్ట్ పర్సన్, స్వాతి రిసెప్షనిస్ట్, మహిళా హోంగార్డులు, నవనీత, అనుష, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కులస్తుల ఆర్థిక సహాయం



**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన పెంచికలపాడు కృష్ణయ్య అనారోగ్యానికి గురై ఈ నెల 20న మరణించాడు.హిందూ సంప్రదాయం ప్రకారం మూడు రోజుల కార్యక్రమాన్ని గురువారం రోజు గ్రామంలో నిర్వహించారు.

కృష్ణయ్య కుటుంబం పరంగా చాలా వెనుకబడి ఉండటం,ఇద్దరు పిల్లలు తల్లితండ్రులు లేని అనాథలుగా,ఇల్లు పొలం కూడా లేని నిరాశ్రయులుగా మిగిలారు.గురువారం అట్టి కుమారులకు కార్యక్రమ నిమిత్తం పెబ్బేరు పట్టణ ముదిరాజ్ మిత్రులు,కుల పెద్దలు తమకు తోచినంత సహాయం చేస్తూ మొత్తం తొమ్మిది వేల రూపాయల నగదు డబ్బును అందించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి,అధ్యక్షుడు కురుమూర్తి,గోనెల సహదేవుడు,చింతకాయల భీముడు,సొప్పరీ బీచుపల్లి,యువజనసంఘం గౌరవ అధ్యక్షుడు సంగనమోని శ్రీనివాసులు,అధ్యక్షులు భరత్,శాఖపురం గ్రామ అధ్యక్షుడు చెన్నయ్య,సెక్రటరీ గువ్వలకథల్,ఉపసర్పంచ్ ఎల్లయ్య,మాజీ అధ్యక్షుడునారాయణ, సందకేశవులు,మదన్న,తిరుపతయ్య మరియు జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



**అక్షర విజేత కల్వకుర్తి** కల్వకుర్తి నియోజకవర్గం

కడ్తాల్ మండల పోలీస్ స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్లో గురువారం చోటుచేసుకుంది.కడ్తాల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కళ్యాణం మల్లయ్య(55),రాత్రి పూట సమయంలో విధులు నిర్వహిస్తూన్న క్రమంలో సుమారు ఒంటి గంట సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో స్థానిక ప్రయివేట్ అస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మల్లయ్య చనిపోయినట్టు డాక్టర్స్ నిర్ధారించారని ఇన్స్పెక్టర్ మీడియాకు తెలిపారు.కాగా మృతి చెందిన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన ముగ్గురికి మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం పి ఏ సి ఎస్ డైరెక్టట్ బూర్గులసురేందర్ రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగారావు అందచేశారు.కార్యక్రమంలో మూడోజు సిద్దులు, వెంకటేశం పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయండి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అక్షర విజేత పటాన్చెరువు** ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లతోపాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,మాజీ ఎంపీ పసునూరి దయాకర్, తదితరుల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వర్గీకరణ అంశం అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వర్గీకరణ విధానాన్ని అమలు చేస్తే దళిత జాతికి పూర్తి న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

# మార్చురీ ఫ్రీజర్ బహుకరణ



**గోపాలపురం మండలం అక్షర విజేత ,** మార్చురీ ఫ్రీజర్ బహుమతిగా అందిస్తున్న వారు కీర్తిశేషులు, శ్రీమతి రాములమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు, జుజ్జువరపు నాగేశ్వరరావు, జుజ్జువరపు సత్యనారాయణ, గోపాలపురం మానవతా స్వచ్ఛంద సంస్థకు మార్చురీ ఫ్రీజర్ బాక్స్, బహుమతిగా అందించారు. మండలంలోని వాదాలగుంట గ్రామం ఈరోజు మధ్యాహ్నం దాతల స్వరూగృహంలో ఫ్రెజర్ ను మానవతా స్వచ్ఛంద సేవకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ తాతలు కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. మానవతా సేవలను వెలకట్టలేనివని మానవసేవే మాధవసేవ అంటూ కొనియాడారు. మానవత మండల కమిటీ ప్రెసిడెంట్ పి. సత్య కృష్ణారెడ్డి, చైర్మన్ , జె , రాంబాబు , గడ జోగేంద్ర ప్రసాద్, , కుక్కల కీర్తి కుమార్, పని కిషోర్ గద్దె కృష్ణ రావు, సి అర్ పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# 24వ తేదీన.మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

## -ఇంచార్జ్ ఎంపీడీవో. పి ప్రభాకర్ రావు

**అక్షర విజేత, దేవరపల్లి,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లిమండల ప్రజా పరిషత్, సర్వసభ్య సమావేశం ఈనెల.24 వ తేదిశనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరము నందు సర్వ సభ్య సమావేశము జరుగునని ఇంచార్జ్ ఎంపీడీవో పీ ప్రభాకర్ రావు తెలిపారు వివిధశాఖలకు చెందిన. అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు కె.వి.కె. దుర్గారావు అధ్యక్షతన, జరిగే ఈ సమావేశానికి వివిధ శాఖల చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారని ఇన్చార్జి ఎంపిడిఓ పి ప్రభాకర్ రావు తెలియచేశారు.

# బిచ్కుందలో 'నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు మీద' కార్యక్రమం




**అక్షరవిజేత కామారెడ్డి జిల్లా :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో 'నాటుదాం ఒక చెట్టు-అమ్మ పేరు మీద' కార్యక్రమం గ్రామపంచాయతీ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పంచాయితీ సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది. అనంతరం కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ఆవరణలో ముళ్ళ పొదలను తొలగించి, పిచ్చి మొక్కలకు గడ్డి మందు పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య హుండీల లెక్కింపు





**అక్షరవిజేత, శ్రీశైలం** శ్రీశైల మహాక్షేత్రంలో గురువారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా రూ.3,22,53,862 /-లు నగదు రాబడిగా లభించింది. ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 20 రోజులలో అనగా ఆగస్టు 2 నుంచి 22 వరకు సమర్పించడం జరిగింది.

అలాగే ఈ హుండీలో 150 గ్రాముల, 100 మిల్లీగ్రాముల బంగారం, 5 కేజీల, 250 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 746 యుఎస్ఏ డాలర్లు, 20 యూరోలు, 1- 125- కెనడా డాలర్లు, 70 యుకె పౌండ్స్, 26 సింగపూర్ డాలర్లు, 50 మలేషియా రింగిట్స్ యూ.ఏ.ఈ ధిర్హామ్స్ 2 - ఖతార్ రియాల్స్,1 - ఓమన్ రియాల్స్, 50- ఆస్ట్రేలియా డాలర్లు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు ,శివసేవకులు సిబ్బంది, పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, రోగులకు అందిస్తున్న వివిధ వైద్య సేవలు, సిబ్బంది విధులు తదితర అంశాలపై వైద్యాధికారులు, సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలతో తల్లి, బిడ్డలకు కలిగే ప్రయోజనాలపై గర్భిణీలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. కాన్పుల కోసం వచ్చే గర్భిణులకు, బాలింతలకు మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించిన సమాచారం తెలిసే విధంగా సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రులవారీగా అందుబాటులో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య పరికరాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఒకే దగ్గర గుమిగూడకుండా ఉండేందుకు సరిపడినన్ని కుర్చీలు ఏర్పాటు చేయాలనీ, టోకెన్ విధానాన్ని అనుసరించాలన్నారు. ఇన్ పేషంట్ విభాగంలో రోగులకు అందిస్తున్న చికిత్స వివరాలను నమోదు చేయాలని తెలిపారు. రోజువారీ రిజిస్టర్లు, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్యాధికారులు సునీల్ సరోజ, సౌమ్య, సురేష్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత హక్కు టిఆర్ఎస్ పార్టీ కి లేదు ప్రకాష్ రాథోడ్ కాంగ్రెస్ నాయకులు



**అక్షరవిజేత,కంగ్టి :** రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత హక్కు టిఆర్ఎస్ పార్టీకి లేదు ప్రకాష్ రాథోడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకొని చనిపోయిన రైతు యొక్క గిట్టుబాటు ధర లేకపోయినా రైతులకు అనేక రకాల ఇబ్బందులు గురిచేసి రైతులను రైతులను జైలు పాలు చేసినటువంటి ఘనత బ్యారేజ్ పార్టీకి దక్కింది రైతులను మోసం చేసినటువంటి పార్టీ విఆర్ఎస్ పార్టీ కానీ ఈరోజు రైతు రుణమాఫీ జరిగితే ఓర్చుకోలేనటువంటి బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే ఎంపీ గారిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నటువంటి ఈ నాయకులకు రైతు యొక్క పొలంలో వచ్చి మాట్లాడాలి రైతులు రెండు లక్షల రూపాయల రుణ రుణమాఫీ అయినందుకు చాలా సంతోషంగా ఉన్నారు ఏ ప్రభుత్వం కూడా చేయలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత గతంలో గాని ఇప్పుడు కూడా 2 లక్షల రుణమాఫీ చేసిందంటే అది ఘనత కాంగ్రెస్ పార్టీకి అని చెప్పేసి రైతులందరూ కూడా చేస్తా ఉన్నారు కానీ టిఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా మనవడు లేదు కాబట్టి ఏదో ఒక రాజకీయంగా లబ్ధి పొందాలని ఒక ఆలోచనతోని దుర్బుద్ధితోని ఎలా మాట్లాడుతాను హరీష్ రావు గారికి నిజంగా దమ్ము ధైర్యం ఉంటే గతంలో చెప్పినటువంటి హామీలు మేము డబల్ బెడ్ రూమ్ ఇస్తాము దళితుల మూడెకరాల భూమి ఇస్తాం అని చెప్పినటువంటి మాట మీద ఎందుకు నిలబడలేదు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే రేవంత్ రెడ్డి గారు దేవుళ్ళ మీద ఒట్టేసి మోసం చేసిన అని చెప్పడం హరీష్ రావు గారికి తగదు హరీష్ రావు గారు స్థాయిని మర్చిపోయి ఈరోజు మాట్లాడుతున్నాడు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిపోయింది రెండు లక్షల రుణమాఫీ అయితే ప్రజలు ఎవరు కూడా ఆయన నెంబర్ ఉండటంలేదు ఆయన క్యారెక్టర్ ఆయన ఒక ఆలోచన సరిగా లేకపోవడం వల్ల ప్రజలందరూ కూడా ఆయనకు దూరమై ప్రజలు వచ్చి కొడితే కూడా ఆయనకు సిగ్గు రావడం లేదు కనీసం ఏం మాట్లాడాలో తెలవక రైతుల గురించి విద్యా వైద్యం గురించి మాట్లాడుతున్నాడు గతంలో ఏం చేసిర్రో ఆయన ఎట్లా మాట్లాడుతాడు అందరికి తెలుసు రైతు రుణమాఫీ గురించి రైతు దీక్ష చేయడం అంటే రైతులను మరోసారి టిఆర్ఎస్ పార్టీ తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తుందని అర్థమవుతోంది రైతు దీక్ష చేసి అర్హత హక్కు టిఆర్ఎస్ పార్టీ భూపాల్ రెడ్డికి లేదు భూపాల్ రెడ్డికి నిజంగా దమ్ము ధైర్యం ఉంటే సవాల్ విశిష్టమనం ఎక్కడ గ్రామంలో మాట్లాడదాం ఈ గ్రామంలో రైతు రుణమాఫీ కాలేదు చూపించాలి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కచ్చితంగా ఉక్కునేది లేదు టిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొందపెట్టిన ఇంకా బుద్ధి రావడం లేదని అన్నారు ఇకనైనా వారి పద్ధతి మార్చుకొని రైతులకు మేలు జరిగే లాగా సూచనలు ఇవ్వాలి కానీ రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే కచ్చితంగా రైతులే తిరగబడి మిమ్మల్ని గ్రామాల్లో రానీయకుండా చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో నందు ప్రేమ్ మోహన్ సురేష్ విఠల్ జైపాల్ రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

# బదలి పై వెళ్లిన మండల వ్యవసాయ అధికారి ని సన్మానం చేసిన కంగ్టి, రైతులు ఫర్టిలైజర్ డీలర్స్



**అక్షరవిజేత,కంగ్టి :** మండల పరిధి లోని కంగ్టి వ్యవసాయ అధికారి గా విధులు నిర్వహించిన ఎంఏవో ప్రవీణ్ చారి ని ఘనంగా సన్మానం చేశారు, రైతులు మాట్లాడు తూ మా మండలం లో వుంటూ, ఎప్పటికి, మా గ్రామాలలో తిరుగుతూ, మాకు కావలసిన సమాచారం అందించే వారని, పంట పై దిగుబడి వచ్చేవిదంగా మాతో మంతనాలు నిర్వహించే వారని, రైతు బంధు, రైతు భీమా, లాంటి పతకాలు లపై సమగ్రంగా చేసేవరని కొనియాడారు, అదే విదంగా ఫర్టిలైజర్ డీలర్స్ యూనియన్ లీడర్ రమేష్ సౌకరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం లో బదలిలు సహజం అని, ప్రతి ఉద్యోగి తమ నియమిత ధర్మాన్ని పాటిస్తూ ఉద్యోగం చేసేవారి వాటిలో మా చారిసార్ గొప్ప వారు కొనియాడారు,రైతు లు ఎంఏవో శాలువాతో సన్మానం చేసారు

ఈ కార్యక్రమనికి యూనియన్ లీడర్ రమేష్ శేట్, ఉమకాంత్, నర్సారెడ్డి, సురేష్ పాటిల్, రాజు సెట్, దేశముక్, స్వామీ, శ్యామ్, ఆకాష్, రాజు, భవాని, విజయ్ కుమార్, బస్వరాజ్, పండరి, రమేష్, లు పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారిగా రాధిక

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారిగా టి.రాధిక గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన మహేష్ కరీంనగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. చేర్యాల నుంచి బదిలీపై వచ్చిన రాధిక గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సేవలు అందించాలని సూచించారు.



# ఎమ్మెల్యే చొరవతో తీరనున్న గ్రామీణ విద్యుత్ సమస్యలు

-వనపర్తి నియోజకవర్గానికి మంజూరైన విద్యుత్ ఉప కేంద్రాలు

-ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే.

-సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతంలో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి, రైతన్నలకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఆ ఇబ్బందులు దూరం కానున్నాయి.

గత 20 రోజుల క్రితం నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై జిల్లా విద్యుత్ అధికారులతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి. సమస్యల పరిష్కారానికి కావలసిన ఉప కేంద్రాలు విద్యుత్ లైన్ లో ఏర్పాటు తదితరాలపై వివరాలను సేకరించారు.నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై సమస్యల పరిష్కారానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు.

అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ పరిధిలోని వనపర్తి మండలం మెంటపల్లి,కాశీంనగర్, నాగవరం,రాజనగరం,గోపాల్పేట మండలం తాడిపర్తి,పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి. శ్రీరంగాపురం మండలంలోని నగరాల గ్రామాలలో 33/11 కేవీ ఉప కేంద్రాల నిర్మాణాలను చేపట్టేందుకు కావలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించి నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో నియోజకవర్గ పరిధిలోని లో వోల్టేజ్ సమస్య లు పరిష్కారం అవుతాయని అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమంగా ఇసుక డంపులు ఉంచిన వారిపై కేసు నమోదు భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి.

-అనుమతులు లేకుండా ఇసుక డంపులు ఉంచితే చర్యలు తప్పవు.




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** గురువారం భైంసా టౌన్ ఇన్స్పెక్టర్ డి.రాజ రెడ్డి అద్వర్యంలో భైంసా టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ ప్రదీప్ మరియు ఏఎస్ఐ. లింగురం మరియు భైంసా టౌన్ సిబ్బంది భైంసా టౌన్ లోని సిటీ కాంట మరియు దాని చుట్టుపక్కల ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక డంపులను నిల్వ ఉంచిన మొహమ్మద్ అక్తరుద్దిన్, సయ్యద్ ఫెరోజ్ మరియు అబ్దుల్ అఫ్సర్ లకు చెందినా మొత్తం మూడు ఇసుక డంపు లను, మరియు జియో పెట్రోల్ పంపు ప్రక్కన అక్రమంగా నిల్వ ఉంచిన మొహమ్మద్ అల్మాస్, అబ్దుల్ అఫ్సర్, సయ్యద్ అఫ్రోజ్ మరియు ఖలీల్ అహ్మద్ లకు చెందినా 4 ఇసుక డంపు లను మరియు పాత ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన తిప్పోల్ల నారాయణ్ కి చెందినా ఇసుక డంపు లపై దాడులు చేసి వాటిని స్వాదినం చేసుకోని ఇ వ్యక్తులపై మూడు కేసులు నమోదు చేశామని పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించిన మరియు నిల్వ ఉంచిన అ వ్యక్తుల పై చట్ట రీత్యా తగు చర్య తీసుకుంటామని హెచ్చరించరు.

# మునగ చెట్ల పెంపకంతో రైతులకు అధిక లాభాలు

-క్షేత్రపాలకుడు కౌకుంట్ల లక్ష్మయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మునగ చెట్ల పెంపకంతో రైతులకు అధిక లాభాలు వస్తాయని లక్ష్మయ్య పేర్కొన్నారు.రైతులకు అధిక దిగుబడులు వచ్చే పంటలను సూచిస్తే సాగు చేస్తారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఆర్జించే పంటలను వేయాలని సూచించాలి. వికారాబాద్ మండల పరిధిలో గల ఎర్రవల్లి గ్రామంలో క్షేత్రపాలకుడు కౌకుంట్ల లక్ష్మయ్య సూచనతో మునగ పంట సాగు చేస్తున్న రైతులు. ఎర్రవల్లి గ్రామంలోని రైతులు పెండ్లిమడుగు సంగారెడ్డి, ఎస్ కె మైబల్లి, కౌకుంట్ల రాములమ్మ ఒక్క ఎకరం పొలంలో 1,000 మునగ మొక్కల చొప్పున సాగుచేస్తున్నారు. తూముకుంట మాణయ్య అర ఎకరంలో 500 మునగ మొక్కల పంట సాగు చేస్తున్నారు. ఒక్క మునగ మొక్క నాటుటకు, గుంతలు తీయడానికి ఖర్చు 25 రూపాయలు, మొక్క పెట్టడానికి ఖర్చు ఒక్క మొక్కకు 25 రూపాయలు. ఒక్క మునగ మొక్క పోషణ నిమిత్తం మరో 25 రూపాయల చొప్పున మొత్తం 50 రూపాయలు ఉపాధి హామీ పథకంలో భాగంగా అందజేస్తారు.

ప్రారంభ సంవత్సరం మాత్రమే మునగ పంటకు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు అందుతాయి. మునగ పంట మూడు కాపుల వరకు దిగుబడి వస్తుంది. ఒక్క ఎకరా మునగ పంటకు సుమారు లక్ష రూపాయలు ఆదాయం వస్తుంది. రైతులు సాగుచేస్తున్న మునగ పంటను వారానికి ఒకసారి క్షేత్రపాలకుడు కౌకుంట్ల లక్ష్మయ్య పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇస్తాడు. పంట ఎదుగుల దశలో ఆశించే చీడపీడల గురించి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చెప్తాడు. రైతులు మునగ పంట సాగు చేయుటకు ముందుకు రావాలని ఆయన సూచించారు.

# ఎర్న గూడెం లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంఏర్న గూడెం గ్రామంలో

పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదిన స్థానిక బస్టాండ్ వద్ద మెగా అభిమానులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు

చిరంజీవి యువత రాష్ట్ర కమిటీ సభ్యులు బళ్ల రవికుమార్ జన్మదిన కేక్ కట్ చేశారు కార్యక్రమంలో మెగా అభిమానులు జనసైనికులు పాల్గొన్నారు



# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత కల్వకుర్తి** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం చింతలపల్లి వెంకటయ్య మెగా ఫ్యామిలీ వీరాభిమాని మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాడు కేక్ కటింగ్ చేసి తన అభిమానాన్ని మెగా ఫ్యామిలీ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ గుర్తును తనఇంటి నిర్మాణంలో చిత్రీకరించుకొని తనకు మెగా ఫ్యామిలీ పై ఉన్న అభిమానాన్ని ఈ విధంగా చాటుకున్నాడు ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు నరసింహ విష్ణు భద్ర శ్రీశైలం ప్రవీణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద



**అక్షర విజేత జైనూర్** ఈ రోజు జైనూర్ మండల్ జంగాం గ్రామ లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమం లో మొక్కలను నాటారు ఈ సందర్భంగా జంగాం ప్రధాన కార్యదర్శి మనోజ్ గారు మాట్లాడుతు మానవ జీవితంలో ప్రకృతి ఎంత బావుంటే మనం అంతా బావుంటాం అని అన్నాను ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా మి యెక్క గల్లిలను పరిశుభ్రంగా ఉంచుకుని మన ఆరోగ్యానికి కాపాడుకోవాలని అన్నారు ప్రజలు గల్లి వాసులు నిరంతర ప్రక్రియ అని అన్నారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమం చేస్తూనే వుండాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చీరెలే లక్ష్మిన్ మాజీ గ్రామ సర్పచ్ కుమ్రా శ్యామ్ రావు జంగాం మాజీ కోప్షన్ మెంబర్ సాయద్ సజ్జద్ అలీ రవి నాయక్ గ్రామ పంచాయతీ కమటి శైక్ మజీద్ ఆశ వర్కర్ పాల్గొన్నారు

# దేవరకొండ పలు వివాహా శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజక వర్గంలో జరిగిన పలు వివాహా వేడుక మహోత్సవ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా హాజరై నవ వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

**అక్షర విజేత సిద్దిపేట** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# బాల్య వివాహా నిషేద చట్టం 2006పై అవగాహన కార్యక్రమం

**-జిల్లా బాలల సంరక్షణ పథకం భీమవరం...**

**-మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ...**




**అక్షరవిజేత,భీమవరం:** పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని మున్సిపల్ కార్యాలయం నందు వివాహ బాల్య చట్టం నిషేధ 2006 పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజు శిక్షణ తరగతులు సీ.ఎం.పీ.వోస్ అవగాహన సదస్సు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిషేధ చట్టం 2006 మరియు ఫోక్స్ చట్టం 2012 గురించి చట్టం గురించి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్లిన తల్లితండ్రుల పిల్లల అడాప్షన్ గురించి గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది కార్యక్రమంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల పి.డి.ఐ.సి.డి.ఎస్ బి సుజాత రాణి, డి సి.పి.ఓ .రాజేష్, సి.డి.పి.ఓ టి కే.వీ .లక్ష్మికాంతం మరియు సూపర్వైజర్స్ ,విఆర్వో ,డబ్ల్యూ పి.ఎస్, ఏ డబ్ల్యు డబ్ల్యు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జాయింట్ కలెక్టర్ మధుసూదన్**



**అక్షర విజేత బోనకల్ :** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు.గురువారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల,బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రతీ పేద విద్యార్థి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం గురుకులాలను ప్రవేశపెట్టడం జరిగిందని కావున విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని,కేవలం బట్టీ పట్టడం కాకుండా అర్థం చేసుకునేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్,కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తనూరు గ్రామంలో చోరీ...

**-మరికల్ పిఎస్ యందు కేసు నమోదు.**



**అక్షర విజేత మరికల్:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని చిత్తనూరు గ్రామంలో గల బత్తుల రవి బుధవారం ఉదయం గొర్రెల దగ్గరికి వెళ్ళాగా,మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు బీరువాను పగలగొట్టి దాంట్లో ఉన్న తొమ్మిది తులాల బంగారు,లక్ష రూపాయల నగదు 20 తులాల వెండితోపాటు 14 జతల చైనాలు దోచుకెల్లడం జరిగిందని మరికల్ పిఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై మరకల్ ఎస్సై మురళి కి ఫిర్యాదు చేయగా క్లూస్టిన్ పిలిపించి వేలిముద్రలు సేకరించారు, అనంతరం గురువారం ఉదయం నారా యణపేట డిఎస్పి లింగయ్య , మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి,చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. చోరీకి కారుకులైన వారు ఎవరు అనే దిశగా తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇకపై కాగితాలు,ఫైళ్ళు ఉండవని,అంతా ఎలక్ట్రానిక్‌మయమే

**-ఈ-ఆఫీస్ అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.**

**-ఈ-ఆఫీస్' ను లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్ శశాంక.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో 'ఈ-ఆఫీస్' ను కలెక్టర్ శశాంక,అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ లతో కలిసి లాంఛనంగా ప్రారాంభించారు.ఈ 'ఈ-ఆఫీస్' లాంచింగ్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ,,, కలెక్టరేట్ కార్యాలయంలో ఇక కాగితాలు,ఫైళ్ళు ఉండవని,అంతా ఎలక్ట్రానిక్‌మయమే.కార్యకలాలపాలను ప్రస్తుతం మొదటి విడతగా వ్యవసాయ శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ, కార్యాలయం,పంచాయతీ రాజ్ శాఖ, మైనారిటీల సంక్షేమ శాఖ, యూడి మెప్మా,మహిళా శిశు వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ శాఖ,ఎస్సీ అభివృద్ధి డి ఆర్ డిఎ. శాఖలతో ప్రారంభించడం సంతోషమని తెలిపారు.ఇప్పటి నుండి 8 డిపార్టుమెంట్లల్లో ప్రతి ఫైల్ ను 'ఆన్‌లైన్'లోనే పంపాలన్నారు.ఇంకా మిగిలిన జిల్లా అధికారులు కూడా వచ్చే మూడు నెలల్లోగా ఈ-ఆఫీస్‌ను అమలు చేయాలన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి డిపార్ట్ మెంట్ ఈ మూడు నెలల కాల వ్యవధిలో ఈ-ఆఫీస్ అమలుకు చర్యలు తీసుకోవాలని డిఐఓ,ఎన్ఐసి అధికారులను ఆదేశించారు.అంతే కాకుండా వారికి అవసరమైన అన్ని రకాల టెక్నికల్ గా సహాయం అందించడానికి చొరవ తీసుకోవాలని తెలాపారు.ఈ క్రమంలో ఇప్పటికే జిల్లా లోని అన్ని విభాగాలలో అధికారులకు,టెక్నికల్ అసిస్టెంట్ల్ లతో ఆన్‌లైన్‌లో ఫైళ్ల నిర్వహణకు సంబంధించిన శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.కావున ఇప్పటి నుండి ఈ- ఆఫీస్ పని విధానంలో కాగితంతో పని ఉండదన్నారు.ఉద్యోగులు,అధికారులు తమ మధ్య ఫైళ్ల బదలాయింపు కోసమో లేక చర్చించడం కోసం ప్రత్యేకంగా భేటీ కావాల్సిన అవసరముండదని,కంప్యూటర్ స్క్రీన్‌పై ఫైల్ చూసుకొంటూ సంబంధిత ఫైల్ల గూర్చి ఫోన్‌లో చర్చించుకోని ఫైల్ మూవింగ్ మాత్రమే ఉంటుందని అన్నారు.ప్రతీ ఉద్యోగికి ప్రత్యేక ఐడీ, పాస్‌వర్డ్ లను కేటాయింపు.:అవి సదరు ఉద్యోగి,అధికారి మాస్టర్ డాటాకు లింక్ అయి ఉంటాయని తెలిపారు.దీంతో ఎక్కడా ఆ ఫైల్‌ను దారి తప్పించడానికి ఎవ్వరికీ అవకాశముండదని అన్నారు.అలాగే సదరు ఉద్యోగికి నెట్ కనెక్షన్ ఉంటే చాలు... ఇంటి నుంచైనా పని చేయవచ్చని తెలిపారు.అత్యవసర సమయంలో అందుబాటులో లేనప్పుడు ఇంటి వద్ద నుంచి పని చేసేందుకు ఈ-ఆఫీస్ విధానం ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.ఫైళ్లను ఎక్కడి నుంచైనా తనిఖీ చేయవచ్చు...ఆన్‌లైన్ విధానంలో ఫైళ్ల స్థితిగతులను పై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకునే వీలుంటుందని,అధికారులు...తమ మొబైల్ ఫోన్‌లోనే ఫైల్‌ను ట్రాక్ చేయవచ్చని, ఎక్కడైనా ఫైల్ ఆలస్యమైతే అందుకుగల కారణాలపై ఉన్నతాధికారులకు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు.ఈ విధానంలో ఫైల్ వేగంగా కదులుతుందన్నారు. అత్యవసరమనుకున్న ఫైల్‌ను అసిస్టెంట్ సెక్షన్ అధికారి నుంచి కలెక్టర్ వరకు అరగంటలో పంపవచ్చన్నారు.అంతే కాకుండా అంతే వేగంగా ఫైళ్లను క్లియర్ చేసే అవకాశం 'ఈ-ఆఫీస్' విధానంలో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సంగీత, ఏఓ సునీల్,సిపిఓ సౌమ్య, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు,మైనార్టీ శాఖ నవీన్ కుమార్ రెడ్డి,డీసీసీఓ ధాత్రి దేవి,ఈడిఎమ్ నాగభూషణం సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు...

# సకాలంలో మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి.

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని కలెక్టర్ ఛాంబర్ లో మహేశ్వరం మెడికల్ కాలేజీ నిర్వహణపై కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,, నిర్మించబోతున్న మెడికల్ కాలేజీ లో జరగాల్సిన పనులు,అందుబాటులోకి తీసుకురావాల్సిన పరికరాలు, కాలేజీ వసతుల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.మొదటి లెవల్ కాలేజీలో జరగాల్సిన నియమకాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇంకా జరగాల్సిన నియమకాలు పూర్తి చేసే విధంగా కాలేజీ ప్రిన్సిపల్ చర్యలు చేపట్టాలన్నారు.మెడికల్ కాలేజీ పనులు నిర్వహిస్తున్న సమయంలో సివిల్ పనులు,సిబ్బంది నియామకం,ల్యాబ్ లు, హాస్టల్ వసతులు తదితర సంబంధిత పనులు అన్ని కాలపరిమితిని నిర్ణయించుకొని పూర్తి చేసే విధంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ ఇబ్రాంహింపట్నం అనంతరెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరాములు,డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రవీందర్,మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ త్రివేణి,సూపరింటెండెంట్ బి.నాగేందర్,జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త జి.రాజు యాదవ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఏఎస్సై సస్పెండ్

**- బాధితుడి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్న తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**



**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో** వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ షణ్ముఖం ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం రాత్రి గొడవలు కారణంగా రక్త గాయంతో స్టేషన్ కి వచ్చిన వ్యక్తిని విచారించి తగు చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహించారని ఆ కారణంగా తొలగించినట్లు తెలిపారు.

జిల్లా పోలీసులు నిర్లక్ష్య ధోరణికి చరమగీతం పాడాలి.. లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈనెల 18న రాత్రి 10:45%జూఎ% గంటల సమయంలో వరదయ్యపాలెం, ఇందిరా నగర్ కు చెందిన ఇరువురు గొడవపడ్డారు.

బాధితుడు అదే రోజు రాత్రి 11:00%జూఎ% గంటలకు ఫిర్యాదు చేయుటకు వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ కు రాగా సెంట్రీ డ్యూటీలో ఉన్న పీసీ..వీరి విషయంపై పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఏఎస్ఐ ఎన్. షణ్ముఖం కి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అయితే ఆ సమయంలో ఏఎస్ఐ నిర్లక్ష్యంగా సమాధానం చెప్తూ మరుసటి రోజు ఉదయం వచ్చి ఫిర్యాదు చేయాలని ఫోన్ ద్వారా సెంట్రీ కానిస్టేబుల్ కు చెప్పారు. అలాగే ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించకుండా సదరు ఏఎస్ఐ .. విధుల యందు అలసత్వం నిర్లక్ష్య వైఖరి వహించారని జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు అందింది. ఏఎస్ఐ షణ్ముగం విధినిర్వహణలో బాధితుని నుండి పిర్యాదు స్వీకరించి విచారణ జరపకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారని, మానవత్వాన్ని మరిచి తన విధులు నిర్వర్తించడంలో విఫలమయ్యారని అలాగే ఈ విషయాన్ని పై అధికారులకు తెలియకుండా బాధ్యతారా హిత్యంగా వ్యవహరించిన నేపథ్యంలో సస్పెండ్ చేశారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com